# పటిష్టమైన బందోబస్తు కల్పించాలి



తెలంగాణ చౌక్: అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్, చిత్రంలో ఏఎస్పీ

- ఎస్పీ అఖిల్ మహాజన్
- నామినేషన్ కేంద్రం పరిశీలన

తెలంగాణ చౌక్, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభ కానున్న నేపథ్యంలో పటిష్టమైన బందో బస్తు కల్పించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రం లోని నామినేషన్ల కేంద్రాన్ని ఎన్నికల రిట ర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, మాట్లాడారు. ఎన్నికల నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీస్, కేంద్ర బల గాలతో పటిష్ట భద్రత, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినే షన్లు దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఐదు గురికి(1+4)మాత్రమే అనుమతి ఉంటుందని వెల్లడించారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడి నుంచి కేవలం మూడు వాహనా లను మాత్రమే అనుమతి ఉంటుంద న్నారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకారం అందించాలని కోరారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, టౌన్ సీఐ ఉపేందర్, తహసీల్దార్ షరీఫ్ మోహి నుద్దీన్ తదితరులు ఉన్నారు.

**యువత మత్తుకు బానిస కావద్దు**

యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసు కోవద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచిం చారు. గురువారం మున్సిపల్ పరిధి రగు డులోని డంప్‌యార్డ్ వద్ద ఇటీవల పలు కేసుల్లో పట్టుబడిన నిషేధిత గంజాయిని డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వ ర్యంలో శాస్త్రీయ పద్ధతిలో తగలబెట్టారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న అతి పెద్దసమస్య గంజాయి, మత్తు పదార్థాలని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా నిరోధిస్తు న్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే 41 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 32 కిలోల 754గ్రాముల గంజాయిని కాల్చి బుడిద చేసినట్లు పేర్కొన్నారు. గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలను అక్ర మంగా రవాణా చేసే వారిపై పీడీయాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, టౌన్ సీఐ ఉపేందర్, సిబ్బంది ఉన్నారు.

**తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలి**

సిరిసిల్ల రూరల్, నవంబర్ 2: చెక్ పోస్టుల్లో వాహన తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల శివారులోని చెక్ పోస్టును గురు వారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని ఆదేశించారు. ఇక్కడ డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, పోలీసు అధికారులు ఉన్నారు.

# 'యువ ఆత్మీయ' సభను విజయవంతం చేయాలి





గంభీరావుపేట: పార్టీ కార్యాలయంలో యువ సమ్మేళన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ యూత్ నేతలు, సిరిసిల్ల టౌన్: మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకుడు జక్కుల నాగరాజు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 2: మండల కేంద్రంలో ఈ నెల 6న నిర్వహించే యువ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య యువతకు పిలుపుని చ్చారు. గురువారం యువ ఆత్మీయ సమ్మేళన సభ వేదిక కోసం స్థల పరిశీలన చేశారు. అనంతరం బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులతో కలిసి సభకు సంబం ధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లా డారు. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్, యువతకు స్ఫూర్తి ప్రదాత మంత్రి కేటీఆర్ హాజరుకానున్నట్లు తెలిపారు. జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయ కులు ఎడ్ల లక్ష్మణ్, సింగారం దేవరాజు, బంటి, ములిగె ప్రమోద్, శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్, మనోహర్, నాయకులు అందె సుభాష్, పందిర్ల పరశురాములు, గుల్ల పల్లి నర్సింహారెడ్డి, చందనం శివ, వెంకట నర్సింహారెడ్డి, ఉదయ్, ఎడ్ల సందీప్, వర్ద వెల్లి సాయి ఉన్నారు.

**యువ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ**

గంభీరావుపేట, నవంబర్ 2: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం యువ సమ్మేళన కార్యక్రమ పోస్టర్‌ను బీఆర్ఎస్ జిల్లా యూత్ ఆధ్వ ర్యంలో ఆవిష్కరించారు. ఈ నెల 6న ఎల్లారెడ్డిపేటలో నిర్వహించనున్న కేటీఆర్ యువ సమ్మేళన కార్యక్రమానికి మండలం నుంచి యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో మండల యూత్ అధ్యక్షుడు రత్నాకర్, జిల్లా నాయకులు జక్కుల నాగ రాజు యాదవ్, గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి, కొత్త సంతోష్, యూత్ సభ్యులు చిట్టం పల్లి భిక్షపతి, సికిందర్, స్వామి, విష్ణు, సతీశ్, సాయిరెడ్డి, హరీశ్, మహేందర్, రాకేశ్, దేవేందర్ ఉన్నారు.

**6న యువ సమ్మేళనం**


సిరిసిల్ల టౌన్, నవంబర్ 2: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు యాదవ్ పిలుపుని చ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 6న ఎల్లారెడ్డిపేటలో యువ ఆత్మీయ సమ్మే ళనం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా మంత్రి కేటీఆర్ హాజరవు తారని పేర్కొన్నారు. సభకు తంగళ్లపల్లి, ముస్తాబాద్, గంభీరావుపేట, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన అన్ని గ్రామాల యువత పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం పలకా లని పిలుపునిచ్చారు. ఇక్కడ యూత్ నాయకులు గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి, మెంగని మనోహర్, సింగారం దేవరాజు, కొత్త సంతోష్‌గౌడ్, చీమల ప్రశాంత్‌యా దవ్, సికిందర్, అఫ్రోజ్, స్వామి, రవి, సాయి, కిరణ్, ఆంటోని, పవన్, అనిల్, సూర్య, కనకరాజు, శేఖర్ ఉన్నారు.

## నివేదికలను సకాలంలో సమర్పించాలి

కలెక్టరేట్, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధిం చిన నివేదికలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు ఎన్ని కల పరిశీలకులకు సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలె క్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సిరిసిల్లలోని పంచాయ తీరాజ్ అతిథి గృహాన్ని గురువారం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరి శీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన వ్యయ , సాధారణ పరిశీలకులు జిల్లాకు రాబోతున్నారని, వారికి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నివేదికలు ఎప్పటి కప్పుడు అందజేయాలని సూచించారు. అన్ని సూట్లలో టీవీ, కంప్యూటర్ సిస్టమ్, గీజర్, ఫ్రిజ్, సరిపడా ఫర్నీచర్ ఉండేలా ఏర్పాటు చేశామని, ఇన్వర్టర్ సదుపాయం కల్పించామని తెలి పారు. వసతిగృహంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది సమయ పాలన పాటిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ రిటర్నింగ్ అధికారులు ఆనంద్‌కుమార్, మధుసూదన్, నోడల్ అధికారులు సైదులు, నర్సింహులు, దశరథం, రవికుమార్, పర్యవేక్షకులు శ్రీకాంత్, రెహమాన్ పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

సిరిసిల్ల రూరల్, నవంబర్ 2: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పేర్కొన్నారు. గురువారం తంగళ్ల పల్లి మండలం జిల్లెల్లలో బీఆర్ ఎస్ కార్యకర్త అన్నం రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పార్టీ ప్రమాద బీమా రూ.2లక్షల చెక్కును బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతితో కలిసి అందించారు. ఈ సంద ర్భంగా రాజశేఖర్‌రెడ్డి తల్లి భాగ్యమ్మ, కుటుంబసభ్యులు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, ఎంపీటీ సీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కొమ్మెట రాజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీలు కోడి అంతయ్య, కర్కబోయిన కుంటయ్య, ప్యాక్స్ మాజీ చైర్మన్ పబ్బతి విజయేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమ ణారెడ్డి, ఉపసర్పంచ్ సతీశ్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ అబ్బాడి అనిల్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్య క్షుడు అబ్బడి తిరుపతిరెడ్డి, పడి గెల రాజు, మీరాల భాస్కర్‌యా దవ్, ఏసిరెడ్డి రాంరెడ్డి, పొన్నం లక్ష్మణ్, మోర నిర్మల, రామలక్ష్మి, గోట్ల ఐల్లయ్య యాదవ్, రషీద్, అఫ్రోజ్ ఉన్నారు.



రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల

## కేటీఆర్‌తోనే సిరిసిల్ల అభివృద్ధి



మైనార్టీ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, నవంబర్ 2: మంత్రి కేటీఆర్ నాయకత్వంలోనే సిరిసిల్ల అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 4వ వార్డు కౌన్సిలర్ వెల్దండి దేవదాస్ ఆధ్వ ర్యంలో సుభాష్‌నగర్‌కు చెందిన 20 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణితో కలిసి గులాబీ కండువా కప్పి ఆహ్వానిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిదేండ్ల కాలంలో కేటీఆర్ నాయకత్వంలో సిరిసిల్ల నియోజకవర్గం అద్భుతమైన ప్రగతిని సాధించింద న్నారు. బీఆర్ఎస్ నాయకులు ఫాజిల్, బాబు తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌తోనే మైనార్టీల అభివృద్ధి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల టౌన్, నవంబర్ 2: బీఆర్ఎస్‌తోనే మైనార్టీల అభివృద్ధి జరుగు తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. బీఆర్ఎస్ మైనా రిటీ సెల్ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ముజీబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ముస్లిం మైనార్టీల అభివృద్ధి' కరపత్రాలను తెలంగాణ భవన్‌లో గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ముస్లిం విద్యా ర్థులకు గురుకుల పాఠశాలలు, స్కాలర్‌షిప్‌లు ఆడ బిడ్డల వివాహాలకు షాదీ ముబారక్ పథకాన్ని అమలుచేస్తున్నారన్నారు. మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలిచి, అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్ భారీ మెజార్టీ అందించాలని కోరారు. సమావేశంలో టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, సత్తార్, మ్యాన రవి, మహమూద్, అంజాద్, సామల శ్రీనివాస్, రఫీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలకు పుట్టగతులుండవ్



మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 2: రాష్ట్రంలో జరుగనున్న 2023 అసెంబ్లీ ఎన్ని కల తరువాత కాంగ్రెస్, బీజేపీలకు పుట్టగతులుండవని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. బీసీని ముఖ్యమంత్రి చేస్తామని చెబుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి బీసీ వ్యక్తిని ఎందుకు తొలగించిందో చెప్పా లని డిమాండ్ చేశారు. బీసీలు కమలం పార్టీని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాహుల్‌గాంధీకి బీఆర్ఎస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ ద్వారా ఇప్పటి వరకు లక్షా 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు సెక్టార్‌లో 9 లక్షల పైగా ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. యువత ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, నిజాలు గ్రహించి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్, జిల్లా అధ్యక్షుడు మానాల అరుణ్, బూర తిరుపతి, సాయి, దీపక్ పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

వీర్నపల్లి, నవంబర్ 2: అధైర్యపడద్దు.. అండగా ఉంటామని నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య భరోసానిచ్చారు. రంగంపేటకు చెందిన ఉపాధ్యాయుడు భూక్యా మోహన్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను గురు వారం వారు పరామర్శించారు. మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం కానిస్టేబుల్ రాజునాయక్ భార్య జయ మృతిచెం దగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. సర్పంచ్ నందగిరి లింగం, జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల దేవరాజు, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గుగులోత్ కళ, యూత్ వింగ్ మండల ఉపాధ్యక్షుడు పొన్నం దేవరాజు, నేతలు హన్మాండ్లు, దేవరాజు ఉన్నారు.